


www.tharanam.net

# తరణం
THARANAM
POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**బుధవారం** సెప్టెంబర్ 18, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష ఋతువుభాద్రపద మాసం - శుక్ల పక్షంతిథి:పౌర్ణమి ఉ 8.54 వరకువారం:బుధవారం(సౌమ్యవాసరే) నక్షత్రం:పూర్వాభాద్ర దుర్ముహూర్తము:ఉ11.31 - 12.19అమృతకాలం ఉ6.58వరకురాహుకాలం:మ12.00 - 1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 18 వైఎస్ఆర్/కడప బుధవారం 18 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00
Vol : 09 Issue : 18 YSR/KADAPA Wednesday, 18 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# లఖ్‌పతి దీదీ'తో 11 లక్షల మందికి ప్రయోజనం

## : అమిత్ షా

దిల్లీ: సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో)ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా భారత్‌లో మెరుగైన రాజకీయ స్థిరత్వం ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.అదేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. గత పదేళ్లలో అంతర్గత భద్రతకు ఎన్డీఏ ప్రభుత్వం పటిష్టంగా కృషి చేసిందని అమిత్ షా పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకుసాగుతుందన్నారు. మోదీ 3.0 ప్రభుత్వంలో 11లక్షల మంది లఖ్‌పతి దీదీ పథకం కింద లబ్ధి పొందారని ఆయన వెల్లడించారు. మోదీ నాయకత్వంలో ప్రాచీన, ఆధునిక విద్యావిధానంతో కూడిన కొత్త విద్యా విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇది ప్రాంతీయ భాషలను గౌరవిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రత్యేకంగా పలు విలువైన ప్రాజెక్టులకు రూ.3 లక్షల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఇక, దేశానికి నాయకత్వం వహించేలా ఎన్డీఏకు మరో అవకాశం ఇచ్చినందుకు ఈసందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలాఉండగా.. మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తవడంతో పాటు



ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా వివిధ మంత్రిత్వశాఖలు, పార్టీ నాయకులు వివరణాత్మక ప్రణాళికను రూపొందించాయన్నారు. ఇందులోభాగంగా సేవా పఖ్వాడా అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమాలు మంగళవారం నుంచి అక్టోబరు 2 వరకు కొనసాగుతాయన్నారు.

# నూతన మద్యం విధానం

## . సీఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ

అమరావతి: సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో) ఏపీలో నూతన మద్యం విధానంపై చర్చించేందుకు సీఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ విధానంపై మంత్రులు తమ అభిప్రాయాన్ని సీఎంకు వివరించారు.వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను ఉన్నతాధికారులు తెలిపారు. ఆరు రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారాన్ని అందజేశారు. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై సీఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం.అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు.

# దిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆతిశీ



దిల్లీ: సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో)దిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్‌ఆద్మీ పార్టీ నేత, మంత్రి ఆతిశీ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆప్ శాసనసభాపక్ష నేతలు మంగళవారం సమావేశయ్యారు.ఇందులో కొత్త సీఎంగా ఆతిశీ పేరును ప్రస్తుత ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ఆప్ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రస్తుతం ఆతిశీఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు.దిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ( ఆదివారం సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రజలు తనకు సర్టిఫికెట్ ఇచ్చేంతవరకూ ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని స్పష్టంచేశారు. సీఎం కుర్చీ నుంచి దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను పరీక్షించుకుంటానని ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ గతవారమే తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు.ఈ క్రమంలోనే నేడు కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఈమేరకు లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను కలిసేందుకు ఆయన అపాయింట్‌మెంట్ కోరగా సాయంత్రం 4.30 గంటలకు సమయం కేటాయించినట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించిన తర్వాత.. కొత్త సీఎంగా ఆతిశీ పేరును ఆప్ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు సమర్పించనున్నారు.

# హుస్సేన్‌సాగర్ వద్దకు సీఎం

## . నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



హైదరాబాద్ : సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకున్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నగర సీపీ సీవీ ఆనంద్ ఏర్పాట్ల గురించి సీఎంకు వివరించారు.ఖైరతాబాద్ మహ గణపతి నిమజ్జన ఏర్పాట్ల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ట్యాంక్‌బండ్‌పై ఓ జీహెచ్ఎంసీ కార్మికురాలిని సీఎం పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంట పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# కుట్రలు ఎక్కువ రోజులు దాగవు

## వరుస రైలు ప్రమాదాలపై హోం మంత్రి అమిత్ షా

ఇంటర్నెట్‌డెస్క్: సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో) దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్‌షా పేర్కొన్నారు. ''రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా.. ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే.. ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొంటున్నాం. మోదీ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో 38 రైలు ప్రమాదాలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను అమిత్‌షా కొట్టి పారేశారు. అవి మొత్తం చిన్న ఘటనలని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో రైల్వే నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరిస్తున్నట్లు ప్రజలు గుర్తించారన్నారు. ఈ 100 రోజుల్లోనే ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోద ముద్రవేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందని కేంద్ర హోం మంత్రి వెల్లడించారు. ఇటీవల కొందరు దుండగులు పట్టాలపై ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. గత ఏడాది జూన్ నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారత రైల్వే కొన్నాళ్ల క్రితం



నివేదికలో వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెంబర్‌లో 3 ఘటనలను గుర్తించారు. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్, తర్వాత పంజాబ్, ఝూర ండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈ కుట్రపూరిత యత్నాలు బయటపడ్డాయి. ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ 20 బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంపై అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత కాన్పూర్, రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోను ఈ తరహా ఘటనలు వెలుగుచూశాయి.

# హైదరాబాద్‌లో నిమజ్జనోత్సవం

## ట్యాంక్‌బండ్‌పై ఇసుకేస్తే రాలనంతగా



హైదరాబాద్: సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో)భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనం కన్నుల పండువగా సాగుతోంది. వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసరాలు సందడిగా మారాయి.ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలిరావడంతో కోలాహలం నెలకొంది. హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు భారీగా తరలివచ్చారు.దీంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు కిక్కిరిపోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుస్సేన్ సాగర్ పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జగన్.. తిరుమల శ్రీవారితో పెట్టుకోవద్దు

## మంత్రి నారా లోకేశ్

అమరావతి: సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో)తిరుమల శ్రీవారితో పెట్టుకోవద్దని వైకాపా అధ్యక్షుడు జగన్‌ను మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. విజయవాడలో మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన పుట్టినరోజు వేడుకలు తిరుమలలో జరిగినట్టు ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.''ఫేక్ జగన్.. నువ్వు మారవు.. నీ ఫేక్ మూకలు అస్సలు మారరు. ఫేక్ చేసీచేసి 151 నుంచి 11 సీట్లకు వచ్చావు. మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన బర్త్‌డే వేడుకలు తిరుమలలో జరిగినట్లు ఫేక్ ప్రచారం చేస్తున్నావు. శ్రీవారితో పెట్టుకోవద్దు.. ఏడు కొండలపై నీ విష రాజకీయాలు వాడొద్దు. ఇదే తీరు కొనసాగిస్తే ఒక్క సీటూ లేకుండా పోతావ్'' అని లోకేశ్ హితవు పలికారు.



18.09_Thur-Tharanam 1-8.qxd 9/17/2024 6:34 PM Page 2



# కమలాపురంలో వీధి కుక్కల భీభత్సం

**బద్వేలురాజంపేట,హైదరబాద్. ఘటనల నేపథ్యంలో ముందే పలుమార్లు హెచ్చరించిన మీడియా.**



కమలాపురం, సెప్టెంబర్, 17,(తరణం విలేకరి)కమలాపురం నగర పంచాయతీ, 5వ వార్డు వికలాంగుల కాలనీ నివాసి జయన్న కుమార్తె నుసోమవారంసాయంత్రం ఆ కాలనీలో వీధి కుక్కలు కలబడి జయన్న కుమార్తెను తీవ్రంగా గాయపరిచాయి. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు కమలాపురంలో విచ్చల విడిగా తిరుగుతున్న కుక్కలు పందులు తొలగించా లని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే పలుమార్లు గత కమిషనర్ ల దృష్టికి, అలాగే గత రాజకీయ నాయకుల దృష్టికి పలుమార్లు మీడియా ద్వారా హెచ్చరించినప్పటికీ నిద్రమత్తు వదలని కమలాపురం నగర పంచాయతీ సిబ్బంది అధికారులు.. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు నిర్లక్ష్య భావం వదిలి కుక్కల విషయంలోనూ, పందుల విషయాలను జాగ్రత్తగా తీసుకొని ప్రజలను సురక్షితంగా ఉండేటట్లు చూడాలని కోరుతున్నారు.

# మనుబోలు బీసీ కాలనీలో వినాయక నిమజ్జనంలో అపశృతి

**టపాసులు పేలి ఒకరు మృతి..**





నెల్లూరు సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )మనుబోలు గ్రామ బీసీ కాలనీలో వినాయక చవితి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది.బాణాసంచా కాల్చుతుండగా..ప్రమాదవశాత్తూ టపాసులు పేలి 20 మందికి పైగా గాయాలయ్యాయి.వారిలో ఒకరు మృతి చెందారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మనుబోలులోని బీసీ కాలనీలో ఆదివారం రాత్రి వినాయక చవితి వేడుకల్లో భాగంగా స్వామి వారి నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వేడుకలు తిలకిస్తున్నారు.అదే సమయంలో బాణా సంచా పేలుస్తూ సంబరాలు చేసుకుంటుండగా..సమీపంలోని ఓ ఇంటి ప్రహరీ గోడ పక్కన టపాసులు నిల్వ ఉంచారు.ఈ క్రమంలో భాగంగానే నిప్పు రవ్వలు ఎగిసి పడ్డాయి.నిల్వ ఉంచిన టపాసులపై నిప్పు రవ్వలు పడడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది.దీంతో కాలనీలో అరుపులు, కేకలు, రోదనలు మిన్నంటాయి. ఊహించిన విధంగా చోటు చేసుకున్న ప్రమాదంతో స్దానికులు భయభ్రాంతులకు గురయ్యారు.వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో గూడూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వారిలో ఐదుగురి పరిస్దితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.బాలాయపల్లి మండలం పిగిలాం గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు తీవ్రంగా గాయపడడంతో నెల్లూరు నారాయణ ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరిస్దితి విషమంగా మారడంతో చెన్నైకు తరలిస్తుండగా..మహేష్ మార్గమధ్యలో మృతి చెందాడు.ఈ మేరకు మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కానగల వెంకట రమణయ్యకు భారత్ సేవా రత్న జాతీయ అవార్డు



నెల్లూరు సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )అనంతసాగరం మండలం పాతాళ్లపల్లి గ్రామానికి చెందిన ఆగ్నేష్ మల్టీ పర్పస్ దెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు కానగల వెంకట రమణయ్య బెంగుళూరు లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సముదాయ భవన్ లో "భారత్ సేవా రత్న జాతీయ అవార్డు" ను అందుకున్నారు. బెంగళూరులోని సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా సోమరాజు ఫౌండేషన్ చైర్మన్ శివరాజు కొంత మంది దక్షిణాది రాష్ట్రాల ఉత్తమమైన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎంపిక చేసి వారి సేవలకు గుర్తింపుగా జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులకు ఎంపిక చేశారు. అటువంటి వారిలో ఆగ్నేష్ మల్టీ పర్పస్ దెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు నెల్లూరు జిల్లాలో చేసిన సేవలకు " భారత్ సేవా రత్న జాతీయ అవార్డు" తో సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక సేవలో విశేషమైన కృషి చేసిన స్వచ్ఛంద సేవకులకు, సమాజానికి ఎంతో సేవ చేసిన వారిని గుర్తించి ఈరోజు ఆగ్నేష్ ఎన్జీవో అధ్యక్షులు కానగల వెంకట రమణయ్య భారత్ సేవా రత్న జాతీయ అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ.. మా సంస్థ ద్వారా 2007 వ సంవత్సరం నుండి మేము చేస్తున్న సేవలను గుర్తించి నాకు భారత్ సేవా రత్న జాతీయ అవార్డు ఇవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. మేము ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకోవడం జరిగింది.ఈ రోజు భారత్ సేవా రత్న జాతీయ అవార్డు ఇచ్చి మా సంస్థ సేవా కార్యక్రమాలు మరింతగా సేవ చేయుటకు ప్రోత్సాహన్ని ఇచ్చి మామీద మరింత భాధ్యతను పెంచింది. అవార్డు ఇచ్చిన సోమలరాజు ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్. శివ రాజుకి, మనం ఫౌండేషన్ అడ్వకేట్ చక్రవర్తికి,సభ్యులు బి.శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి**





అన్నమయ్య సెప్టెంబర్ 17( తరణంబ్యూరో )సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయచోటి మండల పరిధిలోని ఎగువ అబ్బవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామ సచివాలయ భవనాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు.ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు.సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులను ఎగువ అబ్బవరం గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు.

# త్వరలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ చైతన్య వేదిక సమావేశం



కడప, కార్పొరేషన్ సెప్టెంబర్ 17(తరణం విలేకరి) బ్రాహ్మణుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎన్నో విధాలుగా సహాయ సహకారాలుఅందించి బ్రాహ్మణ అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తున్నదని బ్రాహ్మణ చైతన్య వేదిక కడప మరియు అనంతపురం నాయకులు పీ.వీఎస్ వి ప్రసాదరావు, సుగూ రు రఘునాధ రావు తెలిపారు. ఆదివారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014లో బ్రాహ్మణుల అభివృద్ధికి సంక్షేమానికి ఎన్నో పథకాలను బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ప్రవేశపెట్టి విద్యార్థులు కు స్కాలర్షిప్ నుంచి అంతిమ సంస్కారాల వరకు బ్రాహ్మణుల అభివృద్ధి కోసం రకరకాల పథకాలుప్రవేశపెట్టి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేసిందని అన్నారు బ్రాహ్మణ చైతన్య వేదిక ద్వారా బ్రాహ్మణుల అభివృద్ధికి ఎన్నో సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. 2024లో మన రాష్ట్రంలో 4 శాతం ఉన్నటువంటి బ్రాహ్మణులందరు కూడా ఏకతాటిపై నిలిచి బ్రాహ్మణుల ఓట్లన్నీ తెలుగుదేశం వైపు మళ్ళించడంలో చైతన్య వేదిక ప్రధానా పాత్ర పోషించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మరల అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బ్రాహ్మణ అభివృద్ధికి సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడానికి అక్టోబర్ నెల చివరికి కానీ నవంబర్ మొదటి వారంలో గాని రాష్ట్రస్థాయి చైతన్య వేదిక సమావేశము గుంటూరులో ఏర్పాటు చేయదలచినట్లు నాయకులు తెలిపారు. ఆ సమావేశంలో బ్రాహ్మణుల అభివృద్ధికి సంక్షేమానికి కావలసినటువంటి మార్గదర్శకతల గురించి అందరితోటి చర్చించి ఏ విధంగా అయితే బ్రాహ్మణులకు ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేసి నట్లు నిర్ణయాలు తెలుగుదేశం పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి మన ఆశయాలకు అనుకూలంగా బ్రాహ్మణ కార్పొరేషన్ మరియు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా పేద పథకాలు మళ్లీ పునర్విుతం కావాలనే ఆశిస్తున్నామని తెలిపారు. బ్రాహ్మణులంటే పురోహితులు, అర్చకులు మాత్రమే కాదని చిన్న చిన్న ఉద్యోగస్తులు కూడా ఉన్నారని వాళ్ళందరికీ కూడా సంక్షేమ అభివృద్ధి అవసరమని ప్రైవేటు ఉద్యోగస్తులకు కూడా ఏదన్నా పథకాల ద్వారా అభివృద్ధికి కృషి చేయాలని సంకల్పం కూడా ఉందని అందుకే అందరం కలిసి గుంటూరు వేదికలో చర్చించి మన సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి రాబోయేటటువంటి బడ్జెట్లలో కార్పొరేషన్ కు పోయినసారి కంటే అధిక మొత్తంలో నిధులు కేటాయించి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేయాలని బ్రాహ్మణులు అందర్నీ ఒకే తాటి మీదికి తీసుకొచ్చి అందరు కూడా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి మళ్ళీ అధికారంలోకి తెచ్చేందుకు కూడా బ్రాహ్మణ చైతన్య వేదిక 2024 ఎన్నికలకు ఇప్పుడు నుంచే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి నాయకులు అందరూ కలిసి ఒక తేదీని నిర్ణయించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులను కూడా సమావేశానికి హాజరయ్యేటట్లు ప్రయత్నాలు చేస్తున్నామని త్వరలోనే తేదీని ఖరారు చేస్తామని కాబట్టే రాష్ట్రంలో ఉండేటువంటి బ్రాహ్మణ తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు చైతన్య వేదిక నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని చైతన్య వేదిక నాయకులు ప్రసాదరావు, రఘునాధరావు, గుంటూరు జిల్లా నాయకులు హరి, నంద్యాల జిల్లా నాయకులు పవన్ కుమార్, ప్రకాశం జిల్లా నాయకులు పి.వల్లి కుమార్, టీ.సుదర్శన్ రావు, ఐ..భాస్కర్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంలో రాయితీ అందించాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడికి వినతి



రాజంపేట. సెప్టెంబర్.17 (తరణం ప్రతినిధి) రాజంపేటలో పనిచేస్తున్నటువంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టు లందరికీ వైద్యంలో రాయితీ అందించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజుకు జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఐ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచిత ఓపి కల్పిస్తూ వైద్యంలో కూడా రాయితీ ఇస్తామని హామీ ఇచ్చారు. అన్ని ఆసుపత్రులకు సర్కులర్ కూడా పంపిస్తామని చెప్పారు. దీంతో జర్నలిస్టులు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాలరాజు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు.

# మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి.**



కమలాపురం, వేంపల్లి. సెప్టెంబర్ 17 (తరణం విలేఖరి)పేదల ఆకలి తీర్చే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడంహర్షణీయం.కానీ వీటిని కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయడం సమంజసం కాదు.గ్రామీణ ప్రాంతాలలో నే పేదరికం ఎక్కువ. గ్రామీణ పేదలకు కూడాఆకలివుంటుంది.గ్రామాలపట్ల వివక్ష చూపించడం ధర్మం కాదు కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలిఅన్ని గ్రామాలలో కాకున్నా కనీసం మండల కేంద్రాలలో,మేజర్ పంచాయితీ కేంద్రాలలోనైనా ఏర్పాటు చేయాలి. అని అన్నారుపులివెందుల మెడికల్ కాలేజి. పై తులసి రెడ్డి మాట్లాడుతూమౌలిక సదుపాయాల కొరత,సిబ్బంది కొరత సాకులుగా చూపి పులివెందుల మెడికల్ కాలేజీకి 2024-25విద్యా సంవత్సరానికి నేషనల్ మెడికల్ కమీషన్ మంజూరు చేసిన 50 యం.బి.బి.యస్ సీట్లు వద్దని రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమీషన్ కులేఖ వ్రాయడం దుర్మార్గం.ఆమాటకొస్తే రాష్ట్రం లో సగం ఆసుపత్రులకు మౌలిక సదుపాయాల,సిబ్బంది కొరత వుంది.అంతమాత్రాన వీటిని మూసివేస్తామా? దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లుంది రాష్ట్ర ప్రభుత్వం తీరు.వెంటనే ఈ విద్యా సంవత్సరం నుంచే 50 యం.బి.బి.యస్ సీట్లతో కళాశాల ప్రారంభిస్తామని నేషనల్ మెడికల్ కమీషన్ కు రాష్ట్ర ప్రభుత్వం అందర్ టేకింగ్ లెటర్ ఇవ్వాలి. అని తులసి రెడ్డి అన్నారుయురేనియం ప్లాంట్ పై ఆయన మాట్లాడుతుకడప జిల్లా తుమ్మలపల్లి యురేనియం ప్లాంటులో టెయిల్ పాండ్ వ్యర్థ పదార్థాల లీకేజి తరచుగా జరుగుతోంది ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.లీకేజి కాకుండా శాశ్వత నివారణ చర్యలు యురేనియం అథారిటీ తీసుకోవాలి..అని అన్నారుట్రిపుల్ ఐటీ లు గురించిమాట్లాడుత-ట్రిపుల్ ఐటీలలో ఇటీవలనే అడ్మిషన్లు పూర్తిఅయ్యాయి.శ్రీకాకుళం జిల్లా విద్యార్థులకు కడప జిల్లా ఇడపలపాయి లో,కడప జిల్లా విద్యార్థులకు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్లు వచ్చాయి. దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం వుంటుంది పరస్పర బదిలీలకు అవకాశం కల్పిస్తే ఈ సమస్య చాలావరకు పరిష్కారమవుతుంది.పరిశీలించవలసిన దిగా ట్రిపుల్ ఐటి యాజమాన్యానికి విజ్ఞప్తి. చేశారుప్రధానమంత్రి మోడీకుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూభారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీకు74 వజన్మదినశుభాకాంక్షలుఆయురారోగ్యాలతో నూరేళ్ళ జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. అని అన్నారు.

18.09_Thur-Tharanam 1-8.qxd 9/17/2024 6:34 PM Page 3



# ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలన వారంలోగా పూర్తి చేయాలి

### ప్రభుత్వ జీఓ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి
### పెండింగ్ అసైన్మెంట్ భూముల పరిశీలన త్వరగా పూర్తి చేయాలి
### జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



అన్నమయ్య సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో)జిల్లాలో జరుగుతున్న ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలనను వారంలోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తాసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఫ్రీ హోల్డ్ భూముల రీవెరిఫికేషన్ అంశాలకు సంబంధించి తాసిల్దార్లతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్ కు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో వాటిని పటిష్టంగా అమలు పరచాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా -2 ప్రకారం డేటాను రూపొందించాలన్నారు. గ్రామం వారీగా రిజిస్ట్రేషన్ అయిన వాటిని పరిశీలించాలన్నారు. భూముల కేటగిరిలో అవి చుక్కల భూములా, ఇనాం భూములా, ఫ్రీ హోల్డ్ అయిన భూముల విస్తీర్ణం ఎంత, ఫ్రీ హోల్డ్ తర్వాత అవి అమ్మారా, గిఫ్ట్ కింద ఇచ్చారా, థర్డ్ పార్టీ తీసుకున్నారా, సదరు భూమి సాగులో ఉందా, అనుభవంలో ఎవరున్నారు తదితరాలలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం నివేదికను పక్కాగా రూపొందించాలన్నారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని సూచించారు. పెండింగ్ అసైన్మెంట్ భూముల పరిశీలన కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలనకు వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి, ఆర్డిఓ రంగస్వామి, తాసిల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్

### 2 లక్షల 116 రూపాయలు ఆర్థిక సహాయం.
### ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు చెక్కు అందజేత.




మదనపల్లె సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : విజయవాడ వరద బాధితుల అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేసింది మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్. మంగళవారం అసోసియేషన్ సభ్యులు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు 2 లక్షల 116 రూపాయలు చెక్కును స్థానిక అసోసియేషన్ కార్యాలయం లో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవ డానికి పలు అసోసియేషన్లు, యూనియన్లు ముందుకు రావడం శుభపరిణామ మన్నారు. భారీ వరదల కారణంగా విజయవాడ నగరంతోపాటు వేలాది గ్రామాలు జలమయం కావడం బాధకరమన్నారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రమణ, కార్యదర్శి ఎస్.రెడ్డి సాహెబ్ లు మాట్లాడుతూ వరదల కారణంగా వేలాది కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగలడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. వరద బాధితులకు యూనియన్ ద్వారా రూ.2 లక్షల 116 రూపాయలు పోగు చేసి ఎమ్మెల్యే ద్వారా ముఖ్య మంత్రి సహాయ నిధికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం సభ్యులు టైల్స్ నారాయణ,పి.వెంకట్ర మణ, కొత్తిండ్లు రమణ, మల్లికార్జున, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పతి లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు




కడప సెప్టెంబర్ 17 (తరణం క్రైమ్ రిపోర్టర్) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.మిలాడినబి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్ పి .వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడంజరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి రమాకాంత్, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# పచ్చదనం తోనే మానవ మనుగడ ముడిపడింది

### కాలుష్యం, ప్రకృతి వైప రిత్యాలు అదిగమించ డానికి విరివిగా మొక్కలు నాటాలి.
### ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు.



మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )పచ్చదనం తోనే మానవ మనుగడ ముడిపడిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు నిచ్చారు. మంగళవారం మదనపల్లి పట్టణం అనప గుట్ట నందు మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన మొక్కల నాటే కార్యక్రమానికి మదనపల్లి శాసన సభ్యులు ఎం షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అలాగే మొక్కలు నాటి నీరు పోసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో భాగ స్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్యం, ప్రకృతి వైప రిత్యాలు అదిగమించ డానికి విరివిగా మొక్కలు నాటాలన్నారు. నియోజకవర్గం లో మొక్కలు నాటే కార్యక్రమం మహా యజ్ఞం లా ముందుకు తీసు కెళ్లాలని పేర్కొన్నారు. రోజు రోజు కి పెరిగి పోతున్న పట్టనీకరణ నేపథ్యంలో శబ్ద మరియు వాయు కాలుష్యం పెరిగిపోతు ప్రజలు అనారోగ్య పరిస్థితుల బారిన పడుతున్నారని, ఈ పరిస్థితులను అదిగ మించడానికి విరివిగా మొక్కలు నాటడమే అంతిమ పరిష్కారం అన్నారు. టిడిపి నాయకులు డాన్స్ రెడ్డెన్న, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి లు మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాల్లో మొక్కలు విరివిగా నాటడం ద్వారా ఆహ్లాద కరమైన వాతావరణం తో పాటు ప్రజారోగ్యం మెరుగు పడుతుందన్నారు. కావున నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మల్లి కార్జున నాయుడు, వేమయ్య, జేసిబి వేణు, శ్రీరాములు, ప్రభాకర్ మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ కార్యక్రమం పై అవగాహన



సిద్ధవటం సెప్టెంబర్17(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే మంగళవారం స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ కూడలి నుండి పోలీస్ లైన్, బ్రాహ్మణ వీధి దిగువ పేట నందు విద్యార్థులచే స్వచ్ఛత హై కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు తహసిల్దార్ మురాద్వావలీ హెడ్మాస్టర్ శ్రీరాములు పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి డిజిటల్ అసిస్టెంట్ డేవిడ్ సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే సెప్టెంబర్ నెల నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుందని గ్రామాన్ని ప్రతి ఒక్కరూ శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులచే పురవీధుల్లో ర్యాలీ నిర్వహించామని ప్రతి గ్రామం పచ్చదనంతో ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె ప్రాంతాలు పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని స్వచ్ఛత హై కార్యక్రమం నిర్వహించాలని మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు

# అనారోగ్యానికి గురైన మహబూబ్ బాషాను పరామర్శించిన. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 17,తరణం విలేఖరిమండలంలోకాలాడివాండ్లపల్లెలోఅనారోగ్యానికి గురైన మహబూబ్ బాషాను మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. మహబూబ్ బాషా పార్టీ కార్యకలాపాలలో చాలా చురుకుగా పాల్గొనేవారని నేడు ఈయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. మహబూబ్ బాషా నాణ్యమైన మందులు వాడి త్వరగా కోలుకోవాలని ఆయనకు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కాలాడివాండ్లపల్లెకు చేరుకోగానే గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలాడివాండ్లపల్లె గ్రామ ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని మంత్రివర్యులు వారికి హామీ ఇచ్చారు.

# మద్దిరేవులలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లి , సెప్టెంబర్ 17: తరణం విలేఖరిమండలంలోనిమద్దిరేవుల గ్రామ పంచాయతీ ఈడిగపల్లి నందు మంగళవారం ఉదయం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమలో భాగంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేసారు.గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి , సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ పెద్ద ఎత్తున గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని ప్రచారం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి గ్రామంలో ఎప్పటికప్పుడు రోగులకు మందులు అందించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గృహాల చుట్టూ మురికి నీరు ఉంటే తీసేయాలని, ప్రజలను కోరారు.పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులకు పరిశుభ్రతను గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది, క్లాప్ మిత్రలు, గ్రీన్ అంబాసిడర్లు తదితర అధికారులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంపీడీవో శివకుమార్



నెల్లూరు సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని టిడిపి పార్లమెంట్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు తెలిపారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా సైదాపురంలో విద్యార్థులు, నాయకులు, అధికారులు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఎంపిడివో శివకుమార్, జడ్పీటీసీ సభ్యుడు పోలయ్య, నాయకులు సుబ్రమణ్యం నాయుడు రాజశేఖర్ రాజు,కె.పి రాజు, దిలీప్ కుమార్,సర్పంచి నరసరాజు.చాంద్ ఖాసిం. హరనాద్ రెడ్డి.బోయిన రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు పంపిణీ

## ఎంపీడీవో శివకుమార్



నెల్లూరు సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )సైదాపురంలోని రెండు పాఠశాలలతో పాటు అనంతమడుగు గ్రామంలో ఉన్న పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో శివకుమార్ విద్యార్థులకు మాత్రలు వేసి దాని ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పిల్లలు మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత నులిపురుగులు మాత్రలు విద్యార్థులు వేయాలని వైద్య అధికారులకు సూచించారు.విద్యార్థులు మాత్రలు వేసుకున్న తర్వాత వైద్యాధికారులు గంటసేపు స్కూళ్లలో ఉండాలని వారు విద్యార్థులు కు రియాక్షన్ కాకుండా, వైద్య అధికారులు పర్యవేక్షణ చేయాలని ఎంపీడీవో శివకుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో సుప్రియ,కార్యదర్శి వంశీ కృష్ణ, టీచర్ సుభాషిని, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవనానికి ఆరాధ్య నీయ దైవం శ్రీ విశ్వకర్మ మహర్షి

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా.

## ఘనంగా స్వాగతం పలికిన నాయకులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి, తులసి రామకృష్ణ.



మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మానవ జీవనానికి ఆయుదాలను, అనేక రకాల ఉత్పత్తులను అందించిన ఆరాధ్య నీయ దైవం శ్రీ విశ్వకర్మ మహర్షి అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కీర్తించారు. మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను పురస్క రించుకొని పట్టణంలోని స్థానిక కదిరి రోడ్డు నందు గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి.ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరు కాగా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు బాణా సంచా కాల్చి, పూల మాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే ఆలయం లో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొనగా పురోహితులు వేద మంత్రాలతో ఆశీర్వాదాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ జీవితం లో అన్ని రకాల ఉత్పత్తులకు మూల కారణమైన విశ్వ కర్మ మహర్షి జయంతి నీ పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో విశ్వ బ్రాహ్మణులది సముచిత స్థానమని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడీ,సీఎం చంద్రబాబు నాయుదులు విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, ఇందులో భాగంగా వారి వృత్తులను ప్రోత్సహించ దానికి విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా మదనపల్లి నియోజక వర్గంలోని విశ్వబ్రాహ్మణుల శ్రేయస్సు కోసం తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.అనంతరం విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు మాట్లాడుతూ ఈరోజు విశ్వబ్రాహ్మణులకు పండుగ రోజని, తమ ఆరాధ్య దైవం విశ్వకర్మ జయంతిని కన్నుల పండుగగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తమ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ ప్రతినిధులు నారాయణ ఆచారి, పచ్చిపాల రామకృష్ణ ఆచారి, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, సుమంత్ కళ్యాణ్, యుగంధర్ ఆచారి, చిన్నా, విశ్వ మరియు విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు పాల్గొన్నారు.

# వేరుశెనగ సాగు లో మెళకువలు పాటించండి



కమలాపురం, సెప్టెంబర్ 17(తరణం విలేఖరి)వీరపునాయన పల్లె మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లె గ్రామంలో సాగులో ఉన్న వేరుశెనగ పంటను జిల్లా వ్యవసాయాధికారి అయితా నాగేశ్వర్ రావు పరిశీలించారు. ఖరీఫ్ సీజన్లో సాగులో ఉ న్న వేరుశెనగ పంట లో తిక్కా ఆకుమచ్చ తెగులు ప్రదానంగా గుర్తించడం జరిగిందని, ఈ మచ్చలు కొంచెం గుండ్రంగా వుండి, ఆకుపైభాగాన ముదురు గోధుమ రంగు కల్గి వుంటాయి. ఆలస్యంగా వచ్చే ఆకుమచ్చ తెగులు మచ్చలు చిన్నవిగా, గుండ్రంగా వుండి, ఆకు అడుగు భాగాన నల్లని రంగు కల్గి వుంటాయి. కాండం మీద, ఆకు కాడల మీద, ఊడల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.దీని నివారణకు హెక్సాకొనాజోల్ 400 మి.లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పంట సాగు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు మరియు ఈకేవైసీ చేయించుకో వాలని తెలిపారు. పంటనమోదు చేసినంత మాత్రాన ప్రభుత్వ రాయితీలకు అర్హులు కాదని పంట నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు సూచించారు.ఈ నెల 23 వ తేదీ లో పంట నమోదు, ఈ.కె.వై.సి పూర్తి చేయించుకోవాలని రైతులకు సూచించారు.మండలంలో ఇప్పటి వరకు 4237 మంది రైతులకు సంబంధించి 15362 ఎకరాలలో పంట నమోదు చేశామన్నారు.వీరిలో 3924 మంది రైతులకు ఈకేవైసీ చేయించామన్నారు. మిగిలిన రైతులు కూడా సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.ఇంకా పంట నమోదు కానీ రైతులు ఎవరైనా ఉంటే, వెంటనే సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంట నమోదు మరియు ఈకెవైసి పూర్తి చేయించుకోవాలని సూచించారు.కార్యక్రమం లో రైతు సేవా కేంద్రం సిబ్బంది శివ బాషా, రామాంజులు,సుధా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పరిషత్ కార్యాలయం భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు

## మాజీ ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి



నెల్లూరు సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )మండల పరిషత్ కార్యాలయ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాపూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నోటి రమణారెడ్డి కోరారు.సైదాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారులు, నాయకులతో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.సైదాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో రావూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్య అనుచరుడు ఎంపిడివో శివకుమార్ తదితరులతో సమావేశమయ్యారు. మండల పరిషత్ భవనాన్ని త్వరితగతిన నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ నిధులతో మండలంలోని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనులకు సంబందించి ఎమ్మెల్యే, మంత్రితో మాట్లాడి నిధులు కేటాయించేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను కూడా అధికారులు ఆయన ద్రుష్టికి తీసుకెళ్ళారు ఎంపిపి పెంచలమ్మ, మండల ఉపాధ్యకుడు బాస్కర్ రావు, అడ్విటీసీ సభ్యుడు పోలయ్య, కలిచేడు సర్పంచి సురేష్ బాబు తదితరులతో నోటి రమణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు నాయుడు, వరప్రసాద్, జనార్దన్ రాజు, సుబ్బారెడ్డి, ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

## సర్వ జన ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో రక్తదానం, అన్నదానం.



మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం లో భారత ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మరియు పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా బీజేపీ సేవ పేరిట వివిధ స్థానిక సర్వ జన ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో రక్తదానం కార్యక్రమం, అనంతరం రోగులకు అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు. అలాగే వరాల అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా సాయి లోకేష్ మాట్లాడుతూ బీజేపీ లో ని ప్రతి కార్యకర్త మోడీ ని ఆదర్శంగా తీసుకోవాలని దేశమే దేహంగా బతుకు తున్న మహర్షి ధర్మమే తన ఊపిరిగా జీవిస్తున్న సాహసి అని కితాబు నిచ్చారు. దేశ హితమే తన అభిమతంగా, నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న రాజర్షి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఎన్ని విమర్శలు వచ్చిన అవమానాలు ఎన్ని ఎదుర్కొన్న మొదట దేశం, తర్వాతే దేహం అని నమ్మిన కర్మశీలని గుర్తు చేశారు. దేశ పునర్వైభవ స్థాపన కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు ఆత్మనిర్భర భారత్ తో సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ లక్ష్యంగా, దేశ రూపురేఖలను మార్చిన, మార్చుతున్న నవభారత దార్శనికులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, రాజం పేట మహిళా మోర్చా అధ్యక్షురాలు బాల జ్యోతి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వినోద్, ఓబీసీ రాష్ట్ర నాయకులు మక్కినేని వేణుగోపాల్, పిల్ల స్వామి నాయక్, కోసూరి భవాని, భువనేశ్వరి సత్య, సీనియర్ నాయకులు పూల నాగరాజు, కృష్ణయ్య వర్మ, మావిళ్ళ మధు, మదనపల్లి రూరల్ అధ్యక్షులు వసంత్ కుమార్ మదనపల్లి పట్టణ యువమోర్చా అధ్యక్షులు సంతోష్, పట్టణ ఉపాధ్యక్షులు కొండయ్య శంకర్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, లోకేష్ రక్త నిది కేంద్రం డి ఆర్ జగదీష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించండి

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన : సీఐ



కమలాపురం సెప్టెంబర్ 17(తరణం విలేఖరి)ట్రాఫిక్ నియమాలను పాటించాలని సీఐ రోషన్ అన్నారు మంగళవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్స్ లైసెన్స్ కలిగి ఉండవలెనని ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఇన్సూరెన్స్ ఉన్న ఆటోలు మాత్రమే నడపాలని, ఎలాంటి యాక్సిడెంట్స్ కాకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా ఆటోలు నడపవలెనని ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించవలెనని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. అవగాహన కార్యక్రమంలో ఎస్సై ప్రతాపరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

## మదనపల్లి నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక.



మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం మదనపల్లిలోని ఎస్టియు భవన్ నందు వినయ్ అధ్యక్షతన జరిగింది. మంగళవారం జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాధవ్,కోటేశ్వరరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట లో జరిగే అన్నమయ్య జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని, సమరశీల విద్యార్థి ఉద్యమాల రథసారధి భారతదేశ విద్యార్థి లోకానికి స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగించి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించే శోధక శక్తి అఖిలభారత విద్యార్థి సమాఖ్య అన్నారు. అనంతరం విద్య వ్యతిరేక విధానాల పైన భవిష్యత్తు ఉద్యమ ప్రణాళికను రూపొందించు కోవడానికి 36 మందితో నూతన కమిటీ కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. ఇందులో అధ్యక్ష కార్యదర్శులుగా కమలాకర్, వినయ్, ఉపాధ్యక్షులుగా నవీన్, చరిత, శ్రీనాథ్, సహాయ కార్యదర్శిగా చందు, ఇలాహి, భాను, కోశాధికారిగా సాయికిరణ్, కార్యవర్గ సభ్యులుగా భాను ప్రకాష్, షారుక్ సుఫియా, కార్తీక్, నితిన్ కుమార్,నిరీష, పూజ ల నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. విరంతా భవిష్యత్తులో విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నియోజకవర్గ గర్ల్స్ వింగ్ నాయకురాలు నిరీష, స్రవంతి, మండల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి ఘనంగా పాలాభిషేకం

### .మాజి కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర సచివాలయానికి, తెలంగాణ అమర జ్యోతికి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని , తాకట్టు పెట్టడాన్ని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఇచ్చిన పిలుపు పై స్పందించి మంగళవారం న గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ..తెలంగాణ తల్లి ని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యకు నిరసనగా తెలంగాణ తల్లి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించామని స్పష్టం చేసారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకోవడం తప్పని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం కోసం మాజీ సీఎం కేసిఆర్ 2023 జులై లోనే స్థలాన్ని ఎంపిక చేసారని గుర్తు చేసారు. ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి తన తప్పును సరి దిద్దుకొని ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిర్ణయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



నాయకులు చెన్నం రాజు, జంగయ్య యాదవ్, అంజమ్మ, రాజు ముదిరాజ్, యాదగిరి, నారాయణ, రమేష్ గౌడ్, తిరుమల్లేష్, మధు, నవాజ్, తాహీర్, మొహమ్మద్ అజీజ్, సయ్యద్ అజీజ్, నారాయణ, బురాన్, మక్బూల్, బలమణి, సుగుణ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా ఎస్పీ ఆఫీసులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




నిర్మల్ సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )ప్రజాపాలన దినోత్సవ వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా లిజిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అనంతరం జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల తోపాటు సిబ్బంది పాల్గొన్నారు...

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



నిర్మల్ సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )సమీకృత నిర్మల్ జిల్లా కార్యాలయాల సముదాయంలోహౌమంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలుహౌఅట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగాహౌష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్ రాజయ్య, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ, జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నాటి రాచరిక పాలననుంచి తెలంగాణ ప్రాంతం విముక్తి కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలుచేస్తున్న పలు ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరిస్తూ, అభయహస్తం ఆరు గ్యారెంటీల ద్వారా జిల్లా ప్రజలకు చేకూరిన లబ్ధి వివరాలను వివరించారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల విద్యార్థులచేహౌతెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలు



ఉట్టిపడేలా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ముఖ్య అతిథి, కలెక్టర్ ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.హౌజిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి చైర్మన్ రాజయ్య అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో బాలశక్తి కార్యక్రమ పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో కలిసి చైర్మన్ రాజయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబరు17 ముమ్మాటికి విద్రోహామే

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్



ఖానాపూర్ సెప్టెంబర్ 17(తరణం బ్యూరో ) సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని ఇది చరిత్రను వక్రీకరించడమే పాలకుల ఎత్తుగడని లిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ పిలుపునిచ్చారు.ఖానాపూర్ సిపిఐ (ఎం .ల్ ) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యాలయంలో సెప్టెంబర్ 17 విద్రోహ దినంజరిగింది మాట్లాడుతూతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు జరిగింది.ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 3వెల గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పంచడం జరిగింది. ఈ పోరాటంలో 4వెల మంది అమరవీరులైనారు.తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డ కొమరయ్య భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం పోరాడాడు. చరిత్రను మరచిన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అమరవీరుల త్యాగాలను, పోరాటాలను పక్కదోవ పట్టిస్తూ, విలీనమని విమోచన అని ఈరోజు తన పోరాడిన పోరాటాలను పాలకులు ఈ రోజు వక్రీకరిస్తున్నారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సెప్టెంబర్ 17 పోరాటాన్ని విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ విద్రోహ దినం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (యం ఎల్ ) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు దుర్గం లింగన్న ఆకుల సత్తన్నతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతం స్వేచ్ఛదినోత్సవం ఈరోజే

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్(ఉట్నూర్ )సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )తెలంగాణలో 1948 సంవత్సరంలో రాష్ట్రంలో నిజాం పరిపాలన కొనసాగేదని,ఆ పాలన అంతమైన రోజే సెప్టెంబర్ 17 అని రాష్ట్రం ఆరోజు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.దేశానికి స్వాతంత్రం వచ్చి ఆంగ్లేయుల పాలన దేశమంతటా అంతమైన హైదరాబాద్ కేంద్రంగా నిజాం పరిపాలన కొనసాగిందని అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలో దేశ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాయుధ బలగాలను తెలంగాణ రాష్ట్రానికి పంపించి నిజాం సైన్యాన్ని మట్టి కరిపించి హైదరాబాద్ ను భారతదేశ రాజ్యాలలో విలీనం చేశారని పేర్కొన్నారు.ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న తెలంగాణలో ఉత్సవాలను జరుపుకుంటూ వస్తున్నామని



తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సుస్థిర పాలన కొనసాగుతుందని తెలిపారు.సబ్బండవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించేందుకే 25ఏండ్లుగా స్వర్ణకారుడి వినాయక నిమజ్జనం





ఖానాపూర్ సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )విఘ్నాలు తొలగి విజయాలు సాధించడం సత్యం అని ఇది వినాయక నవరాత్రులు నిరూపించాయని నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన స్వర్ణకారుడు పిసరా రాంచేందర్ (చందు )అన్నారు గత 25ఏళ్లుగా భక్తి స్రద్దాలతో ఇంట్లో, తన షాప్ దుకాణం లొ వినాయక విగ్రహాలు చవితి రోజు ప్రతిష్ట చేసి నవరాత్రులు జరపి పవిత్ర గోదావరి నది లొ కుటుంబ సమేతంగా నిమజ్జనం చేస్తారు కఠిన కష్ట నష్టాలు ఎదురుకొని నెడు సమాజంలొ స్థాయిలో నిలు వడం వినాయక నవరాత్రులపూజ విజయలేనని స్వర్ణకారదంపతులు పిసరా లత రాంచేందర్ అన్నారు మానవాళిలో భక్తి తోనే సాధ్యం అవుతుంది అన్నారు ప్రతి యేటా అయ్యప్ప దీక్ష వినాయక నవరాత్రులు భక్తి శ్రద్ద లతో ఉంటామన్నారు

# రాజీవ్ గాంధీ విగ్రహానికి నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

### ప్రజా దృష్టి మరల్చేందుకే చర్యలు

ఖానాపూర్ సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు చేయలని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మేరకు బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశానుసారం పట్టణంలోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద తెలంగాణ తల్లికి పాలాభిషేకం బి ఆర్ ఎస్ శ్రేణులుచేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ టిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు రాజ గంగన్న గౌరీకర్ రాజు కొక్కుల ప్రదీప్ వాల్సింగ్ శ్రావణ్ సుమన్ దివాకర్ సుద్దాల మైపాల్ తో పాటు పలువురు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు అనంతరం నాయకులు మాట్లాడుతు తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి



వైఖరిని తెలంగాణ సమాజం ఖండించాలని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసిన..టీ.రవీందర్ రెడ్డి



పఠాన్ చేరు, సెప్టెంబర్ 17 (తరణం ప్రతినిధి)'పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ బొల్లారం లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు టీ.రవీందర్ రెడ్డి జెండా ఎగరావేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ విల్లెజ్ లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జిల్లా బీజేపీ సీనియర్ టీ.రవీందర్ రెడ్డి తన ఇంటి పైనా జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా టీ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..నిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను సాదించిపెట్టిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల అందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన సంధర్భంగా జాతీయు జెండా ఎగురవేసిన..సీ.అంజిరెడ్డి




పఠాన్ చేరు, సెప్టెంబర్ 17 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం పట్టణ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి.భారతి నగర్ డివిజన్ ఏమ్ఐజి కాలనీలో డివిజన్ అధ్యక్షులు నందా రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జిల్లా రాష్ట్ర నాయకులు రజిని, భారతి నగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత, రామచంద్రపురం మహిళా మోర్చా అధ్యక్షురాలు బసమ్మ, జి మల్లేష్, లక్ష్మణ్ గౌడ్, ఎన్ రాములు, జనార్ధన్ చారి, నారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసిన..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి




పఠాన్ చేరు, సెప్టెంబర్ 17 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవనందం, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్ణకారుల ప్రధాని మోడీ,విశ్వకర్మల,జయంతి,





ఖానాపూర్ సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలోదేశ ప్రధాని నరేంద్ర మోడీ తోపాటు స్వర్ణకారుల ఆరాధ్య దైవం శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఘనంగా మంగళవారం జరిపారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బిక్కనూరి ప్రవీణ్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మాతృ సంఘం కార్యదర్శి కడార్ల గంగ నరసయ్య బులియన్ అధ్యక్షులు శ్రీపాద వెంకటాద్రి ప్రధాన కార్యదర్శులు దురిశెట్టి భీమేష్ ఎనగంటి అజయ్ రంగు రవికుమార్ తోగిటి జగన్, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం కోశాధికారి తుమ్మనపెల్లి లక్ష్మణ్,సింహరాజు బ్రహ్మం,పీసర రామచందర్ శ్రీపాద శేషాద్రి శ్రీరాములు నరేష్ వేణుగోపాల్. వడ్లూరి అభినయ్, పాంచాలా శ్రీనివాస్ పట్టణ స్వర్ణకార సంఘ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ పి రెసిడెన్సీ వినాయకుడి లడ్డును 5.51లక్షలకు సొంతం చేసుకున్న చింతకింది

## .మీనా మహేందర్ గౌడ్



శేరిలింగపల్లి, సెప్టెంబర్ 17 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ లింగంపల్లి డివిజన్ పరిదిలో గల ఆదర్శనగర్ రోడ్డు నెంబరు-2 లోని ఎస్పిరెసిడెన్సిలో ప్రతిష్టించిన వినాయకుడి లడ్డును వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో ఐదు లక్ష ఏబది ఒక్క వేల వెయ్యి రూపాయలకు చింతకింది మీనా మహేందర్ గౌడ్ కైవసం చేసుకున్నారు. వేలం పాటలో చింతకింది అమృత దాకయ్య గౌడ్ కుమారుడు మహేందర్ గౌడ్ వేలంపాటలో లడ్డును పాడి దక్కించుకున్నారు. గణేషుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదిరోజులు భక్తి శ్రద్దలతో భజనలతో నిత్యా న్నదానాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా పూజలందుకొన్న మహిమగల్గిన "ఎస్పిరెసిడెన్సి గణనాథుడి లడ్డు" ను చింతకింది దంపతులు కైవసం చేస్కోవడం వరుసగా మూడోవసారి. గతేడాది 1.51లక్షలకు, 2022లో 2.21లక్షలకు వేలం పాటలో చింతకింది మీనా మహేందర్ గౌడ్ దంపతులు దక్కించుకున్న తెలిసిందే. వరుసగా మూడో సారి హ్యాట్రిక్ గా మహిమగల ఎస్పిరెసిడెన్సి లడ్డు తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని చింతకింది మహేందర్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. వేలం పాటలో లడ్డు కైవసం చేసుకోవడానికి పలువురు పోటీ పడినప్పటికీ చివరికి మహేందర్ గౌడ్ కే ఆ ప్రతిష్టాత్మకమైన గణేషుడి మహాప్రసాదమైన "ఎస్పి రెసిడెన్సిలడ్డు దక్కింది. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు కేశవులు, మరాటి వేణుగోపాలచారి, నర్సింహులు, గంగాధర బెజగం సంతోష్ శ్రావణ్ చారి, బాలాజీ, రత్నాకర్రెడ్డి, జనార్ధన్, రాజశేఖర్రెడ్డి, అంశపాల్ రెడ్డి, లింగారెడ్డి ,విజయలక్ష్మి, బాలమణి, నిర్మల, అపార్టు మెంటు వాసులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చరిత్రకు మతం రంగు పూస్తే మాసిపోదు

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

## .వనం సుధాకర్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17 (తరణం ప్రతినిధి):వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంసిపిఐ(యు)ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 న ఆల్విన్ క్రాస్ రోడ్డు నుంచి మియాపూర్ క్రాస్ రోడ్డు నుండి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంసి పిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ..భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన ప్రపంచం గర్వించదగ్గ పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. నాటి హైదరాబాద్ స్టేట్ నిజాం సర్కార్ ఆగడాలను ఎండగడుతూ గ్రామాలలోని పటేల్ పట్వారి జాగిర్దర్ జమీందారులకు వ్యతిరేకంగా ఒడిసెలు చేతబట్టి ప్రజలు తిరుగుబాటు పోరాటాన్ని చేశారని, ఈ పోరాటానికి నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం భీమిరెడ్డి నరసింహారెడ్డి మద్ది కాయల ఓంకార్ లక్ష్మక్కరావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల కమలమ్మ, మల్లు స్వరాజ్యం లాంటి యోధులు పోరాడారని తెలియజేశారు. వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి నిజాం పాలనకు గోరి కట్టడానికి కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా తిరుగుబాటుతో భూస్వాముల భూములను పది లక్షల ఎకరాలను ప్రజలకు పంపిణీ చేయబడ్డదని మూడు వేల గ్రామాలు గ్రామ స్వరాజ్యాలు గా పరిపాలన చేయబడ్డాయని ఈ మహోత్తర పోరాటంలో నాలుగు వేల మంది అమరులు వీరమరణం పొందాలని గుర్తు చేశారు.19 46 నుండి 1951 వరకు జరిగిన ఈ పోరాట ఘట్టాలు చరిత్రలో లిఖించదగ్గదని గుర్తు చేశారు. పోరాటంతో సంబంధం లేని వారు ఈరోజు ప్రజా పోరాటానికి మతం రంగు పూస్తున్నారని ప్రజల చరిత్రకు మతం రంగు పూస్తే అది మాసిపోదని హెచ్చరించారు. ఈరోజు దశాబ్దాల తెలంగాణలో పరిపాలన చేస్తున్న పాలక దోపిడి వర్గ పార్టీలు ప్రజలను మోసం చేయడానికి అనేక కుల మత ప్రాంతీయ




అసమానతలను రేపుతున్నాయని వాటి ఎడల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారిని ప్రశ్నించాలని అన్నారు. నేటికి రాష్ట్రంలో సాగు భూమిలేని వ్యవసాయ కూలీలు ఇళ్ల స్థలాలు నిరుపేదలు లక్షల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వ భూములు వారికి పంచాలని ప్రభుత్వ భూములను వేలం వేయుట కార్పొరేట్ విదేశీ పెట్టు బడులకు దార దత్తం చేయుట లాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు చేస్తే ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో ప్రజా పోరాటాల ప్రతిఘటనను ప్రభుత్వాలు చవి చూడవలసి ఉంటుందని హెచ్చరించారు. నాటి పోరాట స్ఫూర్తితో తెలంగాణలో స్వేచ్ఛ హక్కుల కోసం మరింత పోరాడుతామ ని గుర్తు చేశారు. ఎంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం సుకన్య, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు అంగడి పుష్ప, కర్ర దానయ్య బి విమల, మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు జి శివాని, వి అనిత, బుసాని రవి, ఎన్ నాగభూషణం, శంకర్, డి శ్రీనివాసులు, చైతన్య, అమీనా, టి నర్సింగ్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ కామ్రేడ్ ఎల్ ఆర్ ఉపాలి




ఖానాపూర్ సెప్టెంబర్ 17(తరణం బ్యూరో ) ఖానాపూర్ మండలంలోని తాపీ మేస్త్రి సంఘ భవనంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర రైతంగా సాయుద పోరాటం 76వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్ ఆర్ ఉపాలి ఆధ్వర్యంలో జెండా ను ఆవిష్కరించడం జరిగింది ఆనాడు ఆంధ్ర మహాసభలో మొట్టమొదటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు రావి నారాయణరెడ్డి. బద్దం ఎల్లారెడ్డి. మగ్గం మొయినుద్దీన్. దొడ్డి కొమురయ్య సాకలి ఐలమ్మ రాంజీ గోండు కొమురం భీంఅనేకమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆనాడు తిరుగుబాటు చేయడం జరిగింది ఆనాడు తిరుగుబాటు వలన ఇండియన్ యూనియన్ లో తెలంగాణ విలీనమై 76వ సంవత్సరం అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సాయుధ పోరాటం ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు వార్షికోత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది ఇందులో భాగంగా హైదరాబాద్ ను విలీనంచేయడం జరిగింది ఉద్యమాలు చేసి అమరులైన అమరవీరులకు 4500 మందికి వారి జోహార్లు అర్పించడం జరిగిందని దానిని కొన్ని పార్టీలు విమోచన దినమని మరికొన్ని పార్టీలు సమైక్యతలోని మరికొన్ని పార్టీలు ప్రజాపాలనని ఇలాంటి పేర్లతోటి అలాంటి ఉ ద్యమకారులను పేర్లను రూపుమాపు లేకుండా కనుమరుగా పాలకులు పాలించు విభజించు అనే విధంగా కొనసాగిస్తున్నారన్నారు కమ్యూనిస్టు పార్టీలేక ఇప్పుడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నటువంటి పార్టీ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు ఆనాటి పోరాటాల స్ఫూర్తిదాయకంతో నేటి కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసి తీరుతారని మనస్ఫూర్తిగా రాష్ట్ర ప్రజల పైన నమ్మకం కమ్యూనిస్టు పార్టీకి ఎల్లవేళలా ఉంటుందని అన్నారు కార్యక్రమంలో సిపిఐ పార్టీ నిర్మల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. ఉపాలి అన్నారు. కడకుంట్ల రవి సిపిఐ నిర్మల్ జిల్లా కార్యవర్గ సభ్యులు. పిట్టల భీమేష్. అంకం శంకర్. పిల్లి రమేష్. రాజేశ్వర్ . చిన్న భీమేష్. రాజన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని రేవంత్ రెడ్డి సర్కార్

## కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలు, ఎంఐఎం పార్టీ తొత్తులు

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఎందుకు

## అధికారికంగా నిర్వహించడం లేదు ?

## బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు..గోదావరి అంజిరెడ్డి

పఠాన్ చేరు, సెప్టెంబర్ (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం తెలంగాణ విమోచన వేడుకలు అధికారకంగా నిర్వహించ కుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనోభీష్టానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తోందని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మండిపడ్డారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి లోని బిజెపి జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆమె జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ..సంగారెడ్డి జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిమంది తెలంగాణ ప్రజలు విరోచిత పోరాటం ద్వారానే తెలంగాణకు విమోచనం లభించిందన్నారు. అనేక మంది బలిదానాలు, త్యాగాల అనంతరం తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. నిజాం రాజాకార్ల మెడలు వంచి తెలంగాణ సాధించడంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర సాహోసపెతమైందన్నారు. లిబరేషన్ డే ఉత్సవాలు, విశ్వకర్మ జయంతి ఉత్సవాలు, వినాయక శోభా యాత్ర ఉత్సవాలు, ప్రధాని నరేంద్ర మోడీ జయంతి ఉత్సవాలు నాలుగు ప్రధాన ఘట్టాలు ఒకేసారి రావడం సంతోషంగా ఉందని గోదావరి అంజిరెడ్డి అన్నారు. గత మూడేళ్ళ నుంచి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రజాకార్ల వారసత్వమైన మజ్లిస్ పార్టీకి కొమ్ముకాస్తూ న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విమోచన వేడుకలు అధికారంగా నిర్వహించకుండా పదేళ్ల బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయన్నా రు. తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించ కుండా రెండు పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దుర్మార్గమైన రాజకీయాలను తెలంగాణ ప్రజలు తిప్పికొడతారని ఆమె స్పష్టం చేశారు. నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన రోజని ఆమె తెలిపారు. దురాగతా నిజాం రజాకార్ల దళం సృష్టించిన పార్టీయే ఎంఐఎం అని, ఆ పార్టీకి భయపడి, ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ విమోచన దినోత్సవం జరపకుండా ప్రజలను వంచిస్తున్నాయని విమర్శించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల తరహాలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా, ఈ ప్రాంత విముక్తి కోసం పోరాడిన ఎందరో వీరుల త్యాగాలను గుర్తించి సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా అధికారికంగా నిర్వహించాలని గోదావరి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. జెండా వందనం కార్యక్రమం అనంతరం జిల్లా కార్యాలయంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించడం జరిగింది ఈ రెండు కార్యక్రమాలు అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా హాస్పిటల్ లో రోగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి ఎడ్ల రమేష్, రాజేశ్వర్ దేశ్పాండే, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షు లు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, కౌన్సిలర్లు మందుల నాగరాజ్, కసినివాస్, పుల్లంగారి సురేందర్, మీనా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, సాయి, మధు లవన్ లక్ష్మి, సుజాత, పుణ్యవతి హనుమంత్ రెడ్డి, నర్సారెడ్డి, రాజేందర్ రెడ్డి, పాపయ్య, సదానంద చారి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్, నరేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

18.09_Thur-Tharanam 1-8.qxd 9/17/2024 6:34 PM Page 7



# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత కంటి పరీక్షలు.



మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో డాక్టర్ అగాల్వాల్ కంటి ఆసుపత్రి సహకారం తో ఉచిత కంటి పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులందరికి, సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. పలువురు విద్యార్థినుల దృష్టిలోపాలను వారికి తెలియజేస్తూ రిపోర్టులు అందించారు. అంతేకాక డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ లో అవసర మైన వారికి తక్కువ ధరలకు,ఉచితంగాను కంటి అద్దాలు ఇవ్వడం జరుగు తుందని ఇమాన్యుల్ తెలియ జేశారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా ప్రదానినరేంద్ర మోడి 76వ పుట్టినరోజు

## బిజెపి సీనియర్, నాయకుడు కృష్ణ



లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్,17 తరణం విలేఖరి మండలంలో మూడురోడ్ల కూడలిలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76 వ పుట్టినరోజు వేడుకలను సీనియర్ బిజెపి నాయకులు క్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశం పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారని దేశ రక్షణ కోసం పేద ప్రజలు రైతుల అభివృద్ధి కోసం, నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు ఆంధ్రప్రదేశ్లో నూతనకూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులలోనే వేలకోట్లు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. ఇటువంటి నాయకునికి దేవుని ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో,మండల బిజెపి అధ్యక్షుడు జయచంద్ర నాయుడు, మద్దుల రామచంద్రయ్య,గంగయ్య, కే రెడ్డన్న, శ్రీనివాసులు, భజన గురు ఆదినారాయణ, గురు స్వామి,వెంకటరమణ,లక్ష్మీనారాయణ, నారాయణ, మొదలవారు పాల్గొని స్వీట్లు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి మల్లెల శ్రీవాణి ఘనస్వాగతం



రాజంపేట. సెప్టెంబర్. 16(తరణం ప్రతినిధి) రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఓబులవారిపల్లె పర్యటనలో భాగంగా రాయచోటి నుంచి ఓబులవారిపల్లెకు వెళుతున్న మంత్రిని రాజంపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి మంత్రివర్యులకు బాణాసంచా, గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లెల శ్రీ వాణి ఆమె మాట్లాడుతూ, జిల్లాకు చెందిన రాంప్రసాద్ రెడ్డి మంత్రి కావడంతో అభివృద్ధి పనులకు ఇక ఏ అంతరాయం వుండదని, అన్ని జిల్లాల కన్న ధీటుగా మన రాజంపేటనీ అభివృద్ధి చేయాలని మంత్రి ని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట పట్టణ టిడిపి నాయకులు, అభిమానులు తమ మీద చూపిన అభిమానం మరువలేనని రాబోయే రోజులలో ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు. ఈ కార్రయమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మల్లెల సుబ్బరాయుడు, యువ నాయకులు మల్లెల సురేంద్ర, టీఎన్ఎస్ఎఫ్ వేణు గోపాల్, ఆనంద్, ఈశ్వర్, తుపాకుల గోపి, గంగయ్య మరియు కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్ హామీతో నిరసనలకు తాత్కాలిక విరమణ

## సెప్టెంబరు ఆఖరి లోపు జీతాలు జమ కాకపోతే మలిదశ పోరాటాలు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ.

మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రి మదనపల్లి లో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ గత 15 రోజులుగా జరుగుతున్న ఆందోళనలు మంగళ వారం సూపరింటెండెంట్ తో చర్చలు జరిపి వారి హామీతో తాత్కాలికంగా నిరసనలు వాయిదా వేశామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల లు తెలిపారు. సెప్టెంబరు ఆఖరి లోపు జీతాలు జమ కాకపోతే మలిదశ పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని సూపరింటెండెంట్ తో ఏఐటీయూసీ నాయకులు మరియు ఆప్కాస్ సిబ్బంది చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్కాస్ సిబ్బంది జీతాలు ఆప్కాస్ ఆఫీస్ కు పంపామని తొందరలో జీతాలు పడతాయని సూపరింటెండెంట్ తెలిపారన్నారు. సూపరింటెండెంట్ హామీలు రోజు



వారి ఆందోళనలు తాత్కాలి కంగా వాయిదా వేశామన్నారు.దీర్ఘకాలిక పోరాటాలు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు దేవా, జ్నాన శేఖర్, అమరావతి, జమీల్, అప్సానా, తులసి, మృదుల రేవతి లు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## గత వైపాక ప్రభుత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలు ఏమి జరగలేదు.. ఎమ్మెల్యే సునీల్ కుమార్ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



నెల్లూరు సెప్టెంబర్ 17(తరణం బ్యూరో )స్వచ్ఛత హి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు దరి చేరవని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తెలిపారు. గూడూరు. పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహించారు.స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, టిడిపి నాయకులు, ప్రజలు ర్యాలీ నిర్వహించారు.



రోడ్లపై ఉన్న చెత్తను చీపురు పట్టి వారు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ..గత వైకాపా ప్రభుత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలు ఏమీ జరగలేదని తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీ వరకు స్వచ్ఛత హి కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా చెత్తాచెదారాలను రోడ్లపై వేయకుండా డస్ట్ బిన్ ల్లో వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన వివరించారు. సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ.. కేవలం పట్టణ పరిధిలోనే కాకుండా గ్రామాల్లో కూడా స్వచ్ఛత హి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత సాదించగలమని, అందరూ సహకరించాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరుమాట్లాడారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు శీలం కిరణ్ కుమార్,బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, రహీమ్, మస్తాన్ నాయుడు, శ్రీనివాసులు, రవీంద్ర రెడ్డి, ప్రణీత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్చాభారత్ తో పరిశుభ్రమైన భారత్ గా నిర్మించుకోవాలి

## కమలాపురం నగర పంచాయతీ చైర్ పర్సన్ మార్పూరి మేరీ..

కమలాపురం, సెప్టెంబర్ 17.(తరణం విలేఖరి) రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారంకమలాపురం నగర పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్ పర్సన్ మార్పురి మేరీ. జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా.నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జాకెట్లు పంపిణీ చేసిన మార్పూరి మేరీ. ఖాదర్ బాషా గ్రామ సచివాలయం నుంచి గ్రామ చావిడి వరకు పారిశుద్ధ కార్మికులతో కలిసి భారీ ర్యాలీ. పారిశుద్ధ కార్మికులతో కలిపి చీపురులు చేతపట్టి వీదులను ఊడ్చి చెత్తా చెదారాన్ని తొలగించిన అధికారులు నాయకులు. ప్రతి మనిషి స్వచ్ఛభారత్ లో పాల్గొని తన ఇంటి తో పాటు తన పరిసర ప్రాంతాలను పరిశుద్ధంగా ఉంచుకోవాలన్న మార్పూరి మేరీ.గ్రామాల్లో పారిశుద్ధ్యం పై దృష్టిని కేంద్రీకరించి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపిన జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా. ర్యాలీలో పాల్గొన్న ఇన్ చార్జ్ కమీషనర్ చంద్రమోహన్. శానిటరీ ఇన్స్ పెక్టర్ షఫీవుల్లా. భాస్కర్. కమ్యూనిటీ ఆర్గనేజర్



లావణ్య. దాది రామయ్య. ఏవి రమణ. నభీ. బాబుల్. రఫీ. మేరీన్ బాబు నగర పంచాయతీ సిబ్బంది. టిడిపి కౌన్సిలర్లు డ్వాక్రా మహిళలు గ్రామ సచివాలయ సిబ్బంది

# మిట్స్ కళాశాల లో వాతావరణ రక్షణ కోసం ఐడియాథాన్ పోటీ లు

మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు వాతావరణ రక్షణ కోసం వినూత్న ఆలోచనలపై ఐడియాథాన్ పోటీ లను కలశాల లో నిర్వ హించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ జ్యోతి ప్రజ్వన తో ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కలశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం అమెరికన్ సొసైటీ ఫర్ సివిల్ ఇంజనీర్స్ ఆద్వర్యంలో కలశాలలోని విద్యార్థులకు మరియు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కలశాల బురకాయలకోట మరియు వాల్మీకి పురము విద్యార్థులు ఇందులో పాల్గొన్నారన్నారు. సృజనాత్మకతను ప్రోత్సహించడానికి మరియు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన పెంచే ప్రయత్నంలో వాతావరణ పరిరక్షణ కోసం ఇన్నోవేటివ్ ఐడియాస్పై ఐడియాథాన్ను నిర్వహించిందని తెలిపారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవ డానికి మరియు ఆచరణాత్మక పరిష్కారాలను ప్రదర్శించ డానికి విద్యార్థులకు వేదికను అందించడం ఈ ఈవెంట్ ముఖ్య లక్ష్యం అన్నారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారని చెప్పారు. వాతావరణ పరిరక్షణ, స్థిరత్వం మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంపై దృష్టి సారించిన వారి వినూత్న ఆలోచనలను పంచు కున్నారు. ఈ పోటీ పునరుత్పాదక ఇంధన సాంకేతికతలు, వ్యర్థాలను తగ్గించే వ్యూహాలు, స్థిరమైన పట్టణ రూపకల్పన, పర్యావరణ అనుకూల పదార్థాలు మరియు జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించే మార్గాలతో సహా అనేక రకాల ఆలోచనలను ఇందులో ప్రదర్శించారని ఆయన వివరించారు. దీని




కోసం సివిల్ ఇంజనీర్ విభాగం విద్యార్థులు వాలంటీర్లు గా ఏర్పడి ఈ పాఠశాలలను సందర్శించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కో ఆర్డినేటర్ డాక్టర్ స్వప్నిల్ జైస్వాల్, సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ సెల్ యూ. విజయలక్ష్మి, సివిల్ విభాగాధిపతి దీపాంకర్ రాయ్ లు పాల్గొన్నారు.

18.09_Thur-Tharanam 1-8.qxd 9/17/2024 6:34 PM Page 8



# కులవృత్తి గొప్పతనాన్ని, వైభవాన్ని పెంపొందించడమే విశ్వకర్మ జయంతి ఉద్దేశ్యం

**-విశ్వకర్మ జయంతి వేడుకలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**






కడప, సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో) : కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే.. సాంకేతికతను మూలపురుషుడు శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్యక్షతన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముకేజ్జిల్లా కలెక్టర్ తోపాటు బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ, బీసీ వెల్ఫేర్ అధికారి భారత్ కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా.. ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం.. సామంజసమైనదన్నారు. పురాణ సాహిత్యంలో దేవతల శిల్పాచార్యుడు అష్టవసువులలోని ప్రభాసుడు. యోగశిద్ధి దంపతుల కుమారుడైన విశ్వకర్మ.. స్వర్గ, నరక, వైకుంఠ, అమరావతి, ద్వారక, లంకా పట్టణం వంటి నగరాలను దేవతలకు వజ్రాయుధము వంటి ఆయుధాలను నిర్మించినట్లు ప్రస్తావించడం జరిగిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. విశ్వకర్మ పూజ రోజు హిందువులలో గొప్ప మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉ ఒదన్నారు. భగవంతుడు శివుని త్రిశూలం, ఇంద్రుని వజ్రాయుధం మరియు విష్ణువు యొక్క సుదర్శన చక్రంతో సహా దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలకు సృష్టికర్త అని అనేక గ్రంధాల్లో విశ్వకర్మ ప్రాశస్త్యాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు.విశ్వబ్రాహ్మణ అని కూడా పిలువబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని ఒక గొప్ప సామాజిక సమూహంగా.. అందులో ఉప సమూహాలైన – కమ్మరి, వడ్రంగి, కాంస్య కమ్మరులు, శిల్పులు మరియు స్వర్ణకారులు మొదలైన కులవృత్తుల వారందనినీ విశ్వకర్మ వారసులుగా ప్రస్తావిస్తూ.. వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే క్రమంలోకేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా.. లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ.. సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో ముందుగా శ్రీ వీరాట్ విశ్వకర్మ, గాయత్రి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అతిధులతో కలిసి.. పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో బి.మఠం ప్రధానాచార్యులు గోవిందస్వామి, విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధులు రమణాచారి, నారాయణమ్మ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# హరితాంధ్ర కడప గా తీర్చిదిద్దుదాం

**-ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి**

**- స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



వైయస్సార్ జిల్లా, సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో) హరితాంధ్ర కడపగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కడప శివారు ప్రాంతంలోని నగరవనం లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛతాహి సేవ"కార్యక్రమంలో భాగంగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ముఖ్య అతిది గా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,డిఎఫ్ఓ సందీప్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హరితాంధ్ర కోసం అడుగేద్దాం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం అనే పిలుపుమేరకు నేడు నగరవనంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు . మన ఇంటి పరిసరాలు, వీధులు, మన నగరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి అందరూ కూడా చేయి చేయి కలిపి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే భవిష్యత్ తరాల వారికి ఒక ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో విద్యార్థులు, యువత ఎక్కువగా భాగస్వాములై ఇంటి వద్ద ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల పేరుమీద మొక్కలు నాటి వాటి పరిరక్షణ చేపట్టాలని పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజలు ఈ హరిత యజ్ఞంలో పాలుపంచుకునేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి మన నగరాన్ని పచ్చదనంతో నింపాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. రాబోవుకాలంలో నగరవరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే మాధవి రెడ్డి తమ తల్లి పేరు వి లక్ష్మీనారాయణమ్మ మీద మొక్కను నాటారు.అలాగే పోలిట్ బ్యూరో సభ్యులు ,కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి వారి తల్లి పేరు మీద మొక్కలు నాటారు. కడప నగరవనంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల పేరుపైన మొక్కలు నాటుతామని ప్రతిజ్ఞ చేశారు. నెలకు ఒకసారి తమ తల్లిదండ్రులతో సందర్శించి వాటి నిర్వహణ చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్క్వాడ్ డిఎఫ్ఓ గురు ప్రభాకర్,సబ్ డి ఎఫ్ ఓ స్వామి వివేకానంద కడప మున్సిపల్ కమిషనర్ వై వి నందన్, అడిషనల్ కమిషనర్ రాకేష్, అటవీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై దృష్టి సారించాలి

**-" డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా"**

**జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్**




కడప సెప్టెంబర్ 17 (తరణం బ్యూరో) సార్డ్స్( సోషల్ ఆక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ), గ్రామాలయ ఆధ్వర్యంలో " డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా" ప్రాజెక్ట్ లో భాగంగా ఖాజీపేట మండలంలోని నాగసాని పల్లె మెయిన్ ప్రాథమిక పాఠశాల,బోసిరెడ్డి పల్లె హరిజనవాడ ప్రాథమిక పాఠశాల నందు గల విద్యార్థులకు డెటాల్ సబ్బులను పంపిణి చేశాను అని డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత, ఆరోగ్యం పై దృష్టి సారించాలనీ, ప్రతీ రోజూ భోజనానికి ముందు, టాయిలెట్ కి తర్వాత డెటాల్ లేదా సబ్బుతో చేతులు కాళ్ళు శుభ్రం చేసుకోవాలని అన్నారు. చేతులు శుభ్ర పరచే 6 రకాల విధానాలు తెలియసేశారు. పాఠశాలలో పుట్టినరోజు జరుపుకునే ప్రతి ఒక్క విద్యార్థి కనీసం ఒక సోప్ అయినా,స్కూల్ లో ఏర్పాటు చేసిన సోప్ బ్యాంక్ లో వేసినట్టైతే, మనం ఆరోగ్యం గా ఉండడం తో పాటు,మిగతా విద్యార్థులు కూడా ఆరోగ్యంగా ఉండేవిధంగా చూసినట్టు ఉంటుందని తెలిపారు.సోప్ బ్యాంక్ ఎలా తయారు చేయాలో విద్యార్థులకు తెలిజయజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బన్న, రత్న రాజు, సచివాలయం ఏ ఎన్ ఎం రాధ, మహిళా పోలీస్ సునీత, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# "రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024 లో భాగంగా సబ్ జైలు ల నందు విజిట్

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ**

**-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్**







కడప సెప్టెంబర్ 17 ( తరణం విలేకరి) జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, కడపజిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాజంపేట సబ్ జైలు ను బద్వేల్ సబ్ జైలు ను విజిట్ చేసి రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024 ను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024 లో భాగంగా జైళ్లలో ఉన్న బాల నేరస్తులను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశము అని అన్నారు. రెండవ పాన్ ఇండియా ప్రచారం –2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలుల నందు నిర్వహిస్తున్నాము అని అన్నారు. దీనికి సంబంధించిన వివరాలను బ్యానర్ల రూపంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నందు, రైల్వే స్టేషన్ నందు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసు నందు, లీగల్ ఎయిడ్ క్లినిక్ల నందు, జైలుల నందు, బార్ అసోసియేషన్ హాల్ ల నందు, కోర్టుల నందు మొదలగు ప్రాంతాలలో ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ప్యానల్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటరీలచే కరపత్రాలను పంచిపెట్టడం జరిగిందని లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది అని అన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని మండల న్యాయ సేవ సమితులను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ జైలు , బద్వేల్ సబ్ జైలు సూపరిండెంట్లు, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి అవార్డుగ్రహీత గానుగపెంట హనుమంతరావు సేవలు ప్రశంసనీయం

**-జిల్లా బిసి సంక్షేమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు.**



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -17-(తరణం విలేఖరి)- రాష్ట్రపతి, జాతీయ పండితరత్న అవార్డుల గ్రహీత, విశ్రాంత అధ్యాపకులు గానుగపెంట హనుమంతరావు 78వ జన్మదినం ఉత్సవాల శుభ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆయన కార్యాలయంలో హనుమంతరావును ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బి సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు మాట్లాడుతూ దాదాపు 58 సంవత్సరాల నుండి విశిష్ట సేవలందిస్తూ, జిల్లా నుండి జాతీయ స్థాయి వరకు రాష్ట్రపతి అవార్డు, జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న గానుగపెంట హనుమంతరావు సేవలు జిల్లా కే గర్వకారణమన్నారు. విద్యా రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో కూడా సేవలందిస్తూ, సాహితీవేత్తగా, కవులుగా, కళాకారులుగా, మొల్ల సాహిత్య పీఠం అధ్యక్షులుగా డాక్టర్ గానుగపెంట హనుమంతరావు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ఆయన మరిన్ని సేవలు అందించాలని నాగరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, బి సి నాయకులు ములక్కాని త్రివిక్రమ్ యాదవ్, కళ్ళే సుధాకర్, పస్తం అంజి, నరసింహం, పట్టుపోగుల సుబ్బారావు, మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.